

Azadi Ka Amrit Mahotsav
Dravidian University
DRAVIDIAN UNIVERSITY
Jal Shakti Abhiyan :
Catch The Rain-2022
Awareness Programme
Catch the rain, where it falls,
when it falls.
(19-4-2022)


my GOV
मेरी सरकार
'CATCH THE RAIN'
PLEDGE
Take 'Catch The Rain' Pledge to clean up water sources around you and conserve rainwater
#CatchTheRain

# నీటి నిల్వలపై అవగాహన

- ద్రావిడ విశ్వవిద్యాలయంలో జల శిక్ష అభియాన్ కార్యక్రమం నిర్వహణ
- ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ప్రతి నీటి చుక్కా అవసరం భావితరాలకు నీటి యొక్క ఆవశ్యకత వంటి వాటిపై యువతకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారం నాడు జల శిక్ష అభియాన్‌లో భాగంగా "క్యాచ్ దా రైన్ 2020" అను నినాదంతో ప్రతి వర్షపు నీటి చుక్కను ఎలా కాపాడుకోవాలో వర్షపు నీరు నిల్వల వలన కలుగు లాభాలు వంటివాటిపై అవగాహన కార్యక్రమాన్ని వర్శిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్శిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి చుక్కను కాపాడుకోవడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని, నేటి యువకులలో కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, లోపించాయని కాబట్టి వాటిని ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే అలవర్చుకొని భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు, అంతేకాకుండా చదువులేని వారికి విద్యార్థులు ఆదర్శప్రాయంగా నిలబడుతూ ఇటు వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నీరు యొక్క విలువ, ప్రపంచ వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్నటువంటి ప్రాంతాలను చూసినప్పుడు వారి కష్టాలు ఎలా ఉంటాయో మన కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంటాయి కాబట్టి ఈ యొక్క జల శిక్ష అభియాన్ ద్వారా గ్రామస్థాయిలో వర్షపు నీటి సేకరణ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి కరువు అనే మాట లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యావంతులు గా విద్యార్థుల పై ఉందంటూ ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని భవిష్యత్తు లో నీటి ఎద్దడిని తగ్గించాలని విద్యార్థులకు ఉపకులపతి సూచించారు. అదేవిధంగా వనరులు అవసరానికి మించి ఉపయోగించినట్లయితే భవిష్యత్ తరాలకు వనరులు శూన్యమైపోతా యని దేశం సుభిక్షంగా ఉండాలి అంటే విద్యార్థి దశలోనే ప్రకృతితో మమేకమై వాటిని కాపాడుకుంటూ తర్వాతి తరానికి ఆ వనరులను అందించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమానికి వర్శిటీ డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ అక్బైటర్ బాబు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ సంస్థ రిసోర్స్ పర్సన్ నరేంద్ర బాబు , నోడల్ ఆఫీసర్ డా. ఆర్. యశోద, వర్శిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి ప్రాముఖ్యత గురించి వివరించిన ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి



స్వర్ణ సాగరం, గుడుపల్లి: గుడుపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం నందు మంగళవారం రోజు ప్రతి నీటి చుక్కా అవసరం అంటూ భావితరాలకు నీటి యొక్క ఆవశ్యకత పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ద్రావిడ విశ్వవిద్యాలయంలో జల శిక్ష అభియాన్ ఈ కార్యక్రమంలో భాగంగా "క్యాచ్ దా రైన్ 2020" అను నినాదంతో ప్రతి వర్షపు నీటి చుక్కను ఎలా కాపాడుకోవాలో అందువల్ల మనకు మన భావితరాలకు కలుగు లాభాలు వంటివాటిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి చుక్కను కాపాడుకోవడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నేటి యువకులలో కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, లోపించాయని కాబట్టి వాటిని ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే అలవర్చుకొని భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలును అధిరోహించాలని అన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యార్థులు ఆదర్శప్రాయంగా నిలబడుతూ ఇటువంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నీటి యొక్క విలువ తెలియజేయాలి అని అన్నారు. అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్నటువంటి ప్రాంతాలను చూసినప్పుడు వారి కష్టాలు ఎలా ఉంటాయో మన కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంటాయి. కాబట్టి ఈ యొక్క జల శిక్ష అభియాన్ ద్వారా గ్రామస్థాయిలో వర్షపు నీటి సేకరణ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి కరువు అనే మాట లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యావంతులుగా మీపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకొని భవిష్యత్తులో నీటి ఎద్దడిని తగ్గించాలని విద్యార్థులకు ఉపకులపతి సూచించారు. అదేవిధంగా వనరులు అవసరానికి మించి ఉపయోగించినట్లయితే భవిష్యత్ తరాలకు వనరులు శూన్యమైపోతాయని దేశం సుభిక్షంగా ఉండాలి అంటే ప్రజలు ప్రకృతితో మమేకమై వాటిని కాపాడుకుంటూ భావితరాలకు ఆ వనరులను అందించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ అక్వెటర్ బాబు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ సంస్థ రిసోర్స్ పర్సన్ నరేంద్ర బాబు , నోడల్ ఆఫీసర్ డా. ఆర్. యశోద, వర్సిటీ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రనాడు
బుధవారం20, ఏప్రిల్ 2022

# జలాన్ని వృధా చేయవద్దు



**రామకుప్పం-ఆంధ్రనాడు,ఏప్రిల్19:** ప్రతి నీటి చుక్కా అవసరం భావితరాలకు నీటి యొక్క ఆవశ్యకత వంటి వాటిపై యువతకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ద్రావిడ విశ్వవిద్యాలయంలో మంగళవారం నాడు జల శిక్ష అభియాన్ లో భాగంగా "క్యాచ్ దా రైన్ 2020" అను నినాదంతో ప్రతి వర్షపు నీటి చుక్కను ఎలా కాపాడుకోవాలో వర్షపు నీరు నిల్వల వలన కలుగు లాభాలు వంటివాటిపై అవగాహన కార్యక్రమాన్ని వర్సిటీ వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య. తుమ్మల రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి చుక్కను కాపాడుకోవడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని, నేటి యువకులలో కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం, లోపించాయని కాబట్టి వాటిని ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే అలవర్చుకొని భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలు కు చేరుకోవాలని అన్నారు, అంతేకాకుండా చదువులేని వారికి విద్యార్థులు ఆదర్శప్రాయంగా నిలబడుతూ ఇటువంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నీరు యొక్క విలువ , ప్రపంచ వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్నటువంటి ప్రాంతాలను చూసినప్పుడు వారి కష్టాలు ఎలా ఉంటాయో మన కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంటాయి కాబట్టి ఈ యొక్క జల శిక్ష అభియాన్ ద్వారా గ్రామస్థాయిలో వర్షపు నీటి సేకరణ వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి కరువు అనే మాట లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యావంతులుగా విద్యార్థినీ, విద్యార్థుల పై ఉందంటూ ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని భవి ష్యత్తులో నీటి ఎద్దడిని తగ్గించాలని విద్యార్థులకు ఉపకులపతి సూచించారు. అదేవిధంగా వనరులు అవసరానికి మించి ఉపయోగించి నట్లయితే భవిష్యత్ తరాలకు వనరులు శూన్యమైపోతాయని దేశం సుభిక్షంగా ఉండాలి అంటే విద్యార్థి దశలోనే ప్రకృతితో మమేకమై వాటిని కాపాడుకుంటూ తర్వాతి తరానికి ఆ వనరులను అందించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ అక్సైటర్ బాబు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ సంస్థ రిసోర్స్ పర్సన్ నరేంద్ర బాబు , నోడల్ ఆఫీసర్ డా. ఆర్. యశోద, వర్సిటీ అధికారులు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.